---

కరిగేలోగా ఈ క్షణం గడిపేయాలి జీవితం శిలగా మిగిలే నా హృదయం సాక్షిగా

కనులైపోయే సాగరం అలలై పొంగే జ్ఞాపకం కలలే జారే కన్నీరే చేరగా

గడిచే నిమిషం గాయమై ప్రతి గాయం ఓ గమ్యమై ఆ గమ్యం నీ గురుతుగా నిలిచే నా ప్రేమా || కరిగేలోగా ||

పరుగులు తీస్తూ అలసిన ఓ నది నేను ఇరు తీరాల్లో దేనికి చేరువ కాను

నిదురను దాటి నడిచిన ఓ కల నేను ఇరు కన్నుల్లో దేనికి సొంతం కాను

నా ప్రేమే నేస్తం అయిందా నా సగమేదో ప్రశ్నగ మారిందా

నేడీ బంధానికి పేరుందా ఉంటే విడదీసే వీలుందా || కరిగేలోగా ||

అడిగినవన్నీ కాదని పంచిస్తూనే మరు నిమిషం లో అలిగే పసివాడివి లే

నీ పెదవుల పై వాడని నవ్వులు పూపై నువ్వు పెంచావా నీ కన్నీటిని చల్లి

సాగే మీ జంటను చూస్తుంటే ఓ నా బాధెంతటి అందంగా ఉందే ఓ

ఈ క్షణమే నూరేళ్ళవుతానంటే ఓ మరు జన్మ క్షణమే చాలంటాను ఓ || కరిగేలోగా ||

గడిచే నిమిషం గాయమై ప్రతి గాయం ఓ గమ్యమై ఆ గమ్యం నీ గురుతుగా నిలిచే నా ప్రేమా

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy